క్లుప్తంగా

వివాహ వేడుకకు సీఎంకు ఆహ్వానం



సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రం అందజేస్తున్న సురేష్‌కుమార్, లిల్లీ

సాక్షి,పాడేరు: సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని ఎస్టీ కమిషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ, వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తెడబారికి సురేష్‌కుమార్ దంపతులు సోమవారం అమరావతిలో కలిశారు. వివాహ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. పాడేరులో ఈ నెలలో జరగనున్న తమ కుటుంబ సభ్యుల వివాహానికి హాజరు కావాలని కోరారు. సీఎంను కలిసేందుకు అవకాశం కల్పించిన కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణికి కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుధ్యం మెరుగుపర్చాలి



మురుగును చూపిస్తున్న నిర్మల

డుంబ్రిగుడ: పారిశుధ్య నిర్వహణలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో మురుగు దుర్వాసన వెలువడుతోందని జగనన్న సేవ సేవా ట్రస్టు జిల్లా అధ్యక్షురాలు కమిడి నిర్మల తెలిపారు. డుంబ్రిగుడలో మురుగు కాలువలను సోమవారం ఆమె పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుధ్యం పేరుకుపోయినా పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. ఈ దుర్వాసనతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి మురుగు తొలగించి, సీసీరోడ్లు వేయాలని కోరారు.

ఎంఈవోగా రామచందర్‌రావు



డుంబ్రిగుడ: మండల విద్యాశాఖ అధికారిగా ఎస్. రామచందర్‌రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హుకుంపేట ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న తను ఉన్నతాధికారుల దేశాల మేరకు ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా శాఖ అభివృద్ధి చెందే విధంగా తమ వంతు కృషి చేస్తామన్నారు.

వినికిడి యంత్రం అందజేత

కొయ్యూరు: నేను సైతం చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకుడు కె. శివప్రసాద్ సోమవారం గొలుగొండ మండలం ఏఎల్ పురానికి చెందిన తంగేటి సత్యనారాయణకు వినికిడి యంత్రాన్ని అందజేశారు. ఇప్పటికే అనేక మందికి వినికిడి యంత్రాలను అందజేశామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా దేముడు



అనంతగిరి: యూటీఎఫ్ అల్లూరి జిల్లా కార్యదర్శిగా అనంతగిరి మండలం చెరుకు బిడ్డ ఎంపీపీ పాఠశాల హెచ్ఎం పుడిగి దేముడు ఎన్నికయ్యారు. చింతూరులోని ఇటీవల జరిగిన కార్యక్రమంలో ఆయన్ను ఎన్నుకున్నారు. దీనిపై యూటీఎఫ్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సమస్యలపై అహర్నిశలు శ్రమిస్తానని దేముడు తెలిపారు.

నేడు గ్రావెల్ రోడ్డుకు శంకుస్థాపన

వై.రామవరం: చింతలపూడి గ్రామ సచివాలయం పరిధి వలస గ్రామంలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేయనున్నట్లు జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, ఎంపీపీ కడబాల ఆనందరావు తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొంటారన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

నూకాలమ్మ తిరునాళ్ల ప్రారంభం



అమ్మవారి సంబరాల్లో భాగంగా చిన్నారుల కోలాటం



అమ్మవారి ఆలయం ముస్తాబు

రాజవొమ్మంగి: స్థానిక గ్రామదేవత నూకాలమ్మ తిరునాళ్లు ఆనందోత్సాహాల నడుమ సోమవారం ప్రారంభమయ్యాయి. సత్యమైన తల్లిగా అమ్మవారు పూజలందుకుంటోంది. చంటి పిల్లల్లో పొంగు (ఆటలమ్మ) వంటి సమస్యలు పొడచూపకుండా అమ్మ చల్లగా చూస్తుందని గిరిజనుల ప్రగాఢ నమ్మకం. ఉత్సవాల్లో భాగంగా కొత్త అమావాస్య రోజు రాత్రి వివిధ ధాన్యాలను (విత్తనాలను) ఒక పళ్లెంలో పోసి అమ్మవారి పాదాల చెంత ఉంచి గుడి తలుపులు మూసేస్తారు. మూడు రోజుల తర్వాత తిరిగి తలుపులు తెరచి పళ్లెంలో విత్తనాలు ఏ విధంగా మొలకలు వచ్చాయో ఆశాధులు తెలుసుకుంటారు. దాని ఆధారంగా ఆ ఏడాది ఏయే పంటలు సమృద్ధిగా పండుతాయి, ఏ పంటలు సరిగా పండవో తెలుస్తుందని రైతుల నమ్మకం. ఏరువాక సాగాలంటే అమ్మవారి కరుణ ఉండాలని చీర, సారె సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. కొత్త అమావాస్య పండగ నేపథ్యంలో మంగళవారం భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉత్సవ కమిటీ ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. ఇంటిల్లిపాది ఈ పండుగలో పాల్గొనేందుకు ఇతర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు తిరిగి రావడం ఓ సాంప్రదాయంగా వస్తోంది. ఇప్పటికే చుట్టాలు బంధువులు, భక్తులతో రాజవొమ్మంగిలో సందడి నెలకొంది.

కళాసాంస్కృతిక కార్యక్రమాలు:-
నూకాలమ్మ తిరునాళ్ల సందర్భంగా అనేక రకాల కళా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. గరగ నృత్యాలతోపాటు కోలాటం, తీన్మార్, డీజే, శక్తి వేషాలు, కోబ్రాడాన్స్ వంటి కార్యక్రమాలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకోనున్నాయి.

నేటి నుంచి మత్స్య దేవత ఉత్సవాలు

జి.మాడుగుల: సొలభం పంచాయతీ ఎస్. కొత్తూరు గ్రామ సమీపాన మత్స్య దేవత జాతర మంగళవారం నుంచి నిర్వహించటానికి ఉత్సవ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. రెండో రోజు బుధవారం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొంది. గురువారం మధ్యాహ్నం నుంచి గిరిజన సంప్రదాయ నృత్యలు థింసా, కోబ్రాడాన్స్, తప్పెటగుళ్ల, బాణసంచా కాల్పుల మధ్య ఘటాలను ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపింది.

అనంతగిరి: స్థానిక నూకాంబిక అమ్మవారి పండగకు ఆలయాన్ని స్థానికులు ముస్తాబు చేస్తున్నారు. విద్యుత్ అలంకరణతో ప్రత్యేక ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. అరకులోయ, సుంకరమెట్ట, అనంతగిరి, ఎస్.కోట, తదితర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున చేరుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. కోరిక కోర్కెల తీర్చే కల్పవల్లిగా అమ్మవారు ప్రసిద్ధి గాంచారు. ఉదయం ప్రత్యేక పూజలు చేసి, మధ్యాహ్నం నుంచి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు.

మావోయిస్టులకు దూరంగా ఉండాలి

- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కమ్యూనిటీ పోలీసుల అవగాహన



ఇంజరి పంచాయతీ కోండ్రుంలో వాలీబాల్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎస్ఐ మనోజ్‌కుమార్

పెదబయలు: ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, మావోయిస్టులకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఐ పి. మనోజ్‌కుమార్ తెలిపారు. కమ్యూనిటీ పోలీసు కార్యక్రమంలో భాగంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన గిన్నెలకోట, జామిగుడ, ఇంజరి పంచాయతీల్లోని పిట్టలబొర్ర, ఎగువతారాబు, సప్పర్లమామిడి, అంబెరిపాడు, జొడియపుట్టు, ఇంజరి, కోండ్రుం, జముడం, ననుబరి గ్రామాల్లో అవగాహన కల్పించారు. వర్షాలు పడుతున్న దృష్ట్యా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జ్వరాలు, ఇతర వ్యాధులు వస్తే వెంటనే ఆస్పత్రికి తరలించాలని సూచించారు. గంజాయి సాగు, రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మందులు, యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమానికి ప్రత్యేక పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

వరద బాధితులకు యూటీఎఫ్ వితరణ



వరదబాధిత కుటుంబాలకు వంట సామగ్రి పంపిణీ చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

కూనవరం: ఇటీవల గోదావరి నది ముంపునకు గురై సర్వం కోల్పోయిన తాళ్లగొమ్ము, గొమ్ము రాయిగూడెం గ్రామాల్లోని వరద బాధిత కుటుంబాలకు యూటీఎఫ్ గంగవరం మండలాధ్యక్షుడు కె.రఘుబాబుదొర, జిల్లా కోశాధికారి కె.కృష్ణల ఆధ్వర్యంలో రూ.42 వేలు విలువ చేసే వంట సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమం కోసమే కాకుండా సామాజిక స్పృహతో సమాజ సేవా కార్యక్రమాలు చేసేందుకు యూటీఎఫ్ ముందుంటుందన్నారు. యూటీఎఫ్ గంగవరం మండల ప్రధాన కార్యదర్శి చవలం రాంబాబుదొర, మాజీ అధ్యక్షుడు రాంబాబు, జిల్లా కౌన్సిలర్లు బి.జగ్గారెడ్డి, రామకృష్ణారెడ్డి, సీహెచ్. వెంకటేశ్వరరావు, బాబూరావు, సీహెచ్.కృష్ణ, నరసింహారెడ్డి, మడకం వెంకన్నదొర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలపై వినతి

అరకులోయ రూరల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కార్యకర్తలు, ఆయాలు సోమవారం తహసీల్దార్ కార్యలయం వద్ద ఆందోళన చేపట్టారు. తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. స్థానిక వైఎస్సార్ కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్ల, హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నాగమ్మ మాట్లాడుతూ ఫేస్ యాప్ రద్దు చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటలక్ష్మి, కె. లక్ష్మి, కార్యకర్తలు రాధ, భారతి, నిర్మల, సుశీల పాల్గొన్నారు.

హుకుంపేట: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు హైమావతి డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి నిరసన చేపట్టారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మికి వినత పత్రం అందించారు.

వంతెనపై నిలిచిన వర్షపు నీరు

- ప్రమాదకరంగా వాహనదారుల ప్రయాణం



బొంగరాలపాడు వంతెనపై వర్షపునీరు

అడ్డతీగల: అడ్డతీగల–ఏలేశ్వరం ప్రధాన రహదారిలోని మడేరు వాగుపై ఉన్న బొంగరాలపాడు వంతెన ప్రమాదాలకు నెలవుగా మారుతోంది. వర్షం పడితే చాలు నీరు నిలిచిపోతోంది. వంతెనకు రెయిలింగ్ పక్కనే వర్షపునీరు కిందకి పోవడానికి ఏర్పాటు చేసిన రంధ్రాలు మూతపడటంతో ఈ పరిస్థితి నెలకొంటోంది. దాంతో వాహనదారులు జారిపడి గాయాల పాలవుతున్నారు. రెండేళ్ల క్రితం క్వారీ లారీ రెయిలింగ్‌ని ఢీకొని వాగులో పడిపోయింది. ఆ సమయంలో 40 అడుగుల మేర రెయిలింగ్ ధ్వంసమైంది. తిరిగి పునర్నిర్మాణానికి నోచుకోలేదు. ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

విస్తృతంగా వాహన తనిఖీలు



ప్రధాన రహదారిలో తనిఖీలు నిర్వహిస్తున్న అడిషనల్ ఎస్ఐ రాంబాబు

వై.రామవరం: స్థానిక గ్రామ శివారులోని మండల లోతట్టు ప్రాంతానికి వెళ్లే ప్రధాన రహదారిలో సోమవారం వారపు సంత సందర్భంగా అడిషనల్ ఎస్ఐ కె.రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేశారు. ఒకపక్క సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని, మరోపక్క సరిహద్దు ప్రాంతం నుంచి గంజాయి అక్రమ రవాణా అవుతుందని సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు. వాహనాల్లో రవాణా చేస్తున్న సామగ్రిని పరిశీలించారు. అనుమానితులను, అపరిచితులపై గట్టి నిఘా విధించారు. డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రికార్డులు సక్రమంగా లేని వాహనాలపై కేసులు నమోదు చేశారు. సీఆర్పీఎఫ్ డీ42 బెటాలియన్ పోలీసులు పాల్గొన్నారు.

ముమ్మరంగా విద్యుత్ లైన్ పనులు



దారకొండలో కొత్తగా స్తంభాలు వేస్తున్న సిబ్బంది

సీలేరు: మారుమూల గిరిజన గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలన్న లక్ష్యంతో విద్యుత్ లైన్ల పనులు చేపడుతున్నట్టు ట్రాన్స్‌కో జేఈ ఎంటీ రమణ తెలిపారు. చింతపల్లి, జీకే వీధి మండలాల్లోని మారుమూల గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్తగా 537 స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో సీలేరు, దారకొండ పంచాయతీల్లో 77 స్తంభాల పనులు చేస్తున్నామన్నారు. మరిన్ని గ్రామాల్లో కొత్త స్తంభాల ఏర్పాటుకు సర్వే జరుగుతుందన్నారు. రానున్న వర్షాకాలంలో గిరిజన గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టామన్నారు.

ఇంటర్ పరీక్షకు 12 మంది గైర్హాజరు

రాజవొమ్మంగి: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల జూనియర్ కళాశాల కేంద్రంగా నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షలకు ఐదో రోజు సోమవారం 12 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ విజయ మోహనరావు తెలిపారు. సోమవారం బోటనీ, మ్యాథ్స్, సివిక్స్ పరీక్షలతోపాటు ఒకేషనల్ కోర్సుకు పరీక్షలు జరిగాయి. జనరల్ సబ్జెక్టుకు 306 మందికిగాను 296 మంది, ఒకేషనల్ కోర్సులకు చెందిన 18 మందికిగాను 16 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలు రాశారు.

ఘనంగా ప్రపంచ ఓరల్ హెల్త్ డే



విద్యార్థినులతో ప్రదర్శన నిర్వహిస్తున్న డాక్టర్ గౌతమి

వై.రామవరం: యార్లగడ్డ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం ప్రపంచ ఓరల్ హెల్త్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం గౌతమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెచ్ఎం మద్దికొండ ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అవగాహన సదస్సు, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌతమి మాట్లాడుతూ బాలికల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు, వైద్యసేవలు పొందే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో విద్యార్థిని మృతి



శాంతి మృత దేహం

హుకుంపేట: మండలంలోని గత్తుం పంచాయతీ గాలిపాడుకు చెందిన నాల్గో తరగతి విద్యార్థిని అనారోగ్యంతో విశాఖ కేజీహెచ్‌లో సోమవారం మృతి చెందింది. గ్రామానికి చెందిన వల్లాయి అప్పన్న, మలమ్మల కుమార్తె శాంతి(10) స్థానిక ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతోంది. కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగోలేకపోవడంతో తల్లిదండ్రులు విశాఖ కేజీహెచ్‌లో చేర్పించారు. ఈ నెల 17న చిన్నారి తండ్రి వినతి మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందించాలని కలెక్టరేట్‌లో పని చేస్తున్న వరుణ్‌కుమార్‌ను కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. సదరు వ్యక్తి కేవలం వెయ్యి రూపాయలు ఇచ్చి పంపించారని పాప తల్లిదండ్రులు వాపోయారు. దాంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించుకునే స్థోమత లేకపోవడంతో పాప ఆరోగ్యం క్షీణించి మృతి చెందిందని వారు కన్నీరుమున్నీరుగా విలపించారు.

మ్యుటేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి



మాట్లాడుతున్న గోపాల్

కొయ్యూరు: వారసత్వ భూములను పంచుకోడానికి వీలుగా మ్యుటేషన్లకు దరఖాస్తు చేసుకోవాలని పాడేరు ఐటీడీఏ సంక్షేమ పథకాల మానిటరింగ్ యూనిట్ అధికారి గోపాల్ తెలిపారు. గ్రామ స్వరాజ్య సమితి ఆధ్వర్యంలో సోమవారం శరభన్నపాలెంలో కినపర్తి, పెదమాకవరం, వెలగలపాలెం పంచాయతీల్లో యువతకు ఆయన అవగాహన కల్పించారు. ఆధార్‌లో చిరునామా మార్చుకునేందుకు వీలుగా తీసుకున్న చర్యలను వివరించారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి యువత ముందుండాలని సూచించారు. గ్రామ స్వరాజ్య సమితి కార్యదర్శి బి. రాము, సంస్థ ప్రతినిధులు డి.వై. నాయుడు, టి. శంకర్, గణేశ్, లోవరాజు రమేష్ పాల్గొన్నారు.

23 నుంచి గండిపోశమ్మ జాతర



గండిపోశమ్మ అమ్మవారు

దేవీపట్నం: గొందూరులో అఖండ గోదావరి నది ఒడ్డున వెలసిన మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారి జాతర ఈ నెల 23వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతోపాటు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. గరగల నృత్యాల, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జాతరకు వచ్చిన భక్తులందరికీ అన్నసమారాధన ఏర్పాటు చేస్తున్నారు. ఐదు రోజుల పాటు రాత్రిళ్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ సిబ్బంది తెలిపారు.

బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ



బాధిత కుటుంబానికి బియ్యం అందచేస్తున్న సర్పంచ్ నాగార్జున

చింతూరు: వర్ష ప్రభావిత కుటుంబాలకు సర్పంచ్ ముచ్చిక నాగార్జున సోమవారం బియ్యం పంపిణీ చేశారు. ఇటీవల భారీ వర్షాలకు కుమ్మూరులో కుర్సం రామచంద్రయ్య, రామకృష్ణ, రత్తమ్మల ఇళ్లపై చెట్లు విరిగి పడడంతో అవి దెబ్బతిన్నాయి. సర్పంచ్ నాగార్జున బాధిత కుటుంబాలను పరామర్శించి 20 కిలోల చొప్పున బియ్యాన్ని అందించారు. వీఆర్వో రామకృష్ణ, సచివాలయ సిబ్బంది వెంకటరాజు, ముఖేష్, వలంటీర్లు నాగామణి, రవళిక, వైఎస్సార్‌సీపీ నాయకుడు కుర్సం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఈతపల్లి వాగుపై వంతెన నిర్మించాలి



ఈతపల్లి వద్ద వాగుపై గిరిజనులు నిర్మించుకున్న కర్రల వంతెన

రంపచోడవరం: ఆకూరు పంచాయతీ ఈతపల్లి గ్రామాన్ని ఆనుకుని ప్రవహించే కొండవాగుపై వంతెన నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ కోరారు. సోమవారం ఈతపల్లి వాగును సీపీఎం బృందం పరిశీలించింది. అనంతరం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ చెక్క దిమ్మలు, కర్రలతో ప్రజలు వంతెన నిర్మించుకుని రాకపోకలు సాగిస్తున్నారని, వర్షాకాలంలో కొండవాగు పొంగడం వల్ల కనీసం నడవడానికి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ వెళ్లడానికి సౌకర్యం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం, ఐటీడీఏ అధికారులు స్పందించి ఈతపల్లి, కొయ్యలగూడెం, ఆకూరు, కింటుకూరు గ్రామాల ప్రజలకు ప్రయాణ ఇబ్బంది లేకుండా వాగుపై వంతెన నిర్మించాలన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్ల వాణిశ్రీ, గిరిజన సంఘం జిల్లా నాయకులు ఈతపల్లి సిరిమల్లిరెడ్డి, సాగర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ హనుమంతరావు

జి.మాడుగుల: సొలభం పంచాయతీ ఎస్. కొత్తూరులో మత్స్య దేవత జాతర పురస్కరించుకుని మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను సర్పంచ్ ఐసరం హనుమంతరావు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ భర్త కె. కొండబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి సత్వరం స్పందించాలి

- రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే



స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్న పీవో సూరజ్‌గనోరే, సబ్ కలెక్టర్ శుభం బన్సల్

రంపచోడవరం: స్పందనలో వచ్చిన అర్జీలు సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో సోమవారం వివిధ శాఖలకు చెందిన అధికారులతో పీవో, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, ఏపీఓ జనరల్ సీహెచ్ శ్రీనివాసరావులతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఈవారం 46 దరఖాస్తులు వచ్చాయన్నారు. రంపచోడవరం మండలం పందిరిమామిడి నుంచి వై. రామవరం మండలం చవితిదిబ్బలు గ్రామం వరకు మంజూరైన రోడ్డు పనులు భీమవరం నుంచి నరసాపురం మధ్యలో పది కిలోమీటర్లు మేర నిలిచిపోయాయని, వాటిని పూర్తి చేయాలని బోలగొండ ఎంపీటీసీ బచ్చెల మంగమ్మ, కుంజం వెంకటరమణ విన్నవించారు. చిలకమామిడి గ్రామంలో కిరాణా కొట్టు ఏర్పాటుకు లక్ష రూపాయల రుణం మంజూరు చేయాలని దివ్యాంగురాలు ఒంటికుల రామాయమ్మ కోరారు. దేవీపట్నం మండలం గిన్నెపల్లి, తాటివాడ గ్రామంలో జీపీఎస్ స్కూలు భవన పనులు మధ్యలో నిలిచిపోయాయని, వాటిని పూర్తి చేయాలని పాముగండి సర్పంచ్ కె. బుచ్చన్నదొర, కలుం స్వామిదొర దరఖాస్తు సమర్పించారు. దేవిపట్నం మండలం డి.ఎస్. పాలెం పంచాయతీలోని మునకలగూడెం నుంచి సీహెచ్ గంగవరం వరకు రెండున్నర కిలోమీటర్ల మేర మెటల్ రోడ్డు నిర్మించాలని డీఎస్ పాలెం సర్పంచ్ ఎం.పి. రత్నారెడ్డి కోరారు.

కవితా దినోత్సవం



కవిత చదివి వినిపిస్తున్న విద్యార్థిని

అనకాపల్లిటౌన్: స్థానిక డైట్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ప్రపంచ కవితా దినోత్సవం ఘనంగా జరిగింది. కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ వైకుంఠరావు, అకాడమిక్ డీన్ ఈశ్వరరావు కవితా దినోత్సవ ప్రాముఖ్యాన్ని విద్యార్థులకు వివరించారు. ముందుగా విద్యార్థులకు కవితా పోటీలు నిర్వహించారు.

సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్లు



పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న సీఆర్పీఎఫ్ పోలీసులు

వై.రామవరం: సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా వై.రామవరంలో సోమవారం సీఆర్పీఎఫ్ డి42 బెటాలియన్ పోలీసుల ఆధ్వర్యంలో పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఒకపక్క వారపు సంతకు, మరోపక్క ప్రభుత్వ కార్యాలయాల పనులపై వచ్చిన 200 మందికి వీటిని అందించారు. కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంటు కమాండెంట్ ఎం.ఎల్. నాయుడు, ఇన్‌స్పెక్టరు వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

సివిల్స్ కాంపిటీషన్ పుస్తకాలు అందజేత

కొయ్యూరు: సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతున్న బూదరాళ్ల పంచాయతీ గరిమండకు చెందిన కొర్రా మహేష్‌కు తహసీల్దారు తిరుమలరావు సోమవారం పుస్తకాలు అందజేశారు. తహసీల్దారు కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న దుమంతి సత్యనారాయణ వీటిని సమకూర్చారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ గిరిజన యువకుడు సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

చెరువు మూసేయాలి

పరవాడ: రసాయన వ్యర్థ జలాలు నిల్వ చేయ డానికి తానాం గ్రామాన్ని ఆనుకొని రాంకీ యాజమాన్యం తవ్వకాలు జరిపిన చెరువును వెంటనే మూసివేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు.

క్లుప్తంగా

వివాహ వేడుకకు సీఎంకు ఆహ్వానం



సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రం అందజేస్తున్న సురేష్‌కుమార్, లిల్లీ

సాక్షి,పాడేరు: సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని ఎస్టీ కమిషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ, వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తెడబారికి సురేష్‌కుమార్ దంపతులు సోమవారం అమరావతిలో కలిశారు. వివాహ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. పాడేరులో ఈ నెలలో జరగనున్న తమ కుటుంబ సభ్యుల వివాహానికి హాజరు కావాలని కోరారు. సీఎంను కలిసేందుకు అవకాశం కల్పించిన కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణికి కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుధ్యం మెరుగుపర్చాలి



మురుగును చూపిస్తున్న నిర్మల

డుంబ్రిగుడ: పారిశుధ్య నిర్వహణలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో మురుగు దుర్వాసన వెలువడుతోందని జగనన్న సేవ సేవా ట్రస్టు జిల్లా అధ్యక్షురాలు కమిడి నిర్మల తెలిపారు. డుంబ్రిగుడలో మురుగు కాలువలను సోమవారం ఆమె పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుధ్యం పేరుకుపోయినా పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. ఈ దుర్వాసనతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి మురుగు తొలగించి, సీసీరోడ్లు వేయాలని కోరారు.

ఎంఈవోగా రామచందర్‌రావు



డుంబ్రిగుడ: మండల విద్యా శాఖ అధికారిగా ఎస్. రామచందర్‌రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హుకుంపేట ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న తను ఉన్నతాధికారుల దేశాల మేరకు ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా శాఖ అభివృద్ధి చెందే విధంగా తమ వంతు కృషి చేస్తామన్నారు.

వినికిడి యంత్రం అందజేత

కొయ్యూరు: నేను సైతం చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకుడు కె. శివప్రసాద్ సోమవారం గొలుగొండ మండలం ఏఎల్ పురానికి చెందిన తంగేటి సత్యనారాయణకు వినికిడి యంత్రాన్ని అందజేశారు. ఇప్పటికే అనేక మందికి వినికిడి యంత్రాలను అందజేశామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా దేముడు



అనంతగిరి: యూటీఎఫ్ అల్లూరి జిల్లా కార్యదర్శిగా అనంతగిరి మండలం చెరుకుబిడ్డ ఎంపీపీ పాఠశాల హెచ్ఎం పుడిగి దేముడు ఎన్నికయ్యారు. చింతూరులోని ఇటీవల జరిగిన కార్యక్రమంలో ఆయన్ను ఎన్నుకున్నారు. దీనిపై యూటీఎఫ్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సమస్యలపై అహర్నిశలు శ్రమిస్తానని దేముడు తెలిపారు.

నేడు గ్రావెల్ రోడ్డుకు శంకుస్థాపన

వై.రామవరం: చింతలపూడి గ్రామ సచివాలయం పరిధి వలస గ్రామంలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేయనున్నట్లు జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, ఎంపీపీ కడబాల ఆనందరావు తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొంటారన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

నూకాలమ్మ తిరునాళ్ల ప్రారంభం



అమ్మవారి సంబరాల్లో భాగంగా చిన్నారుల కోలాటం



అమ్మవారి ఆలయం ముస్తాబు

రాజవొమ్మంగి: స్థానిక గ్రామదేవత నూకాలమ్మ తిరునాళ్లు ఆనందోత్సాహాల నడుమ సోమవారం ప్రారంభమయ్యాయి. సత్యమైన తల్లిగా అమ్మవారు పూజలందుకుంటోంది. చంటి పిల్లల్లో పొంగు (ఆట లమ్మ) వంటి సమస్యలు పొడచూపకుండా అమ్మ చల్లగా చూస్తుందని గిరిజనుల ప్రగాఢ నమ్మకం. ఉత్సవాల్లో భాగంగా కొత్త అమావాస్య రోజు రాత్రి వివిధ ధాన్యాలను (విత్తనాలను) ఒక పళ్లెంలో పోసి అమ్మవారి పాదాల చెంత ఉంచి గుడి తలుపులు మూసేస్తారు. మూడు రోజుల తర్వాత తిరిగి తలుపులు తెరచి పళ్లెంలో విత్తనాలు ఏ విధంగా మొలకలు వచ్చాయో ఆశాధులు తెలుసుకుంటారు. దాని ఆధారంగా ఆ ఏడాది ఏయే పంటలు సమృద్ధిగా పండుతాయి, ఏ పంటలు సరిగా పండవో తెలుస్తుందని రైతుల నమ్మకం. ఏరువాక సాగాలంటే అమ్మవారి కరుణ ఉండాలని చీర, సారె సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. కొత్త అమావాస్య పండగ నేపథ్యంలో మంగళవారం భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉత్సవ కమిటీ ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. ఇంటిల్లిపాది ఈ పండుగలో పాల్గొనేందుకు ఇతర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు తిరిగి రావడం ఓ సాంప్రదాయంగా వస్తోంది. ఇప్పటికే చుట్టాలు బంధువులు, భక్తులతో రాజవొమ్మంగిలో సందడి నెలకొంది.

కళాసాంస్కృతిక కార్యక్రమాలు:–
నూకాలమ్మ తిరునాళ్ల సందర్భంగా అనేక రకాల కళా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. గరగ నృత్యాలతోపాటు కోలాటం, తీన్మార్, డీజే, శక్తి వేషాలు, కోబ్రాడాన్స్ వంటి కార్యక్రమాలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకోనున్నాయి.

నేటి నుంచి మత్స్య దేవత ఉత్సవాలు
జి.మాడుగుల: సొలభం పంచాయతీ ఎస్. కొత్తూరు గ్రామ సమీపాన మత్స్య దేవత జాతర మంగళవారం నుంచి నిర్వహించటానికి ఉత్సవ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. రెండో రోజు బుధవారం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొంది. గురువారం మధ్యాహ్నం నుంచి గిరిజన సంప్రదాయ నృత్యాలు థింసా, కోబ్రాడాన్స్, తప్పిటగుళ్లు, బాణసంచా కాల్పుల మధ్య ఘటాలను ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపింది.
అనంతగిరి: స్థానిక నూకాంబిక అమ్మవారి పండగకు ఆలయాన్ని స్థానికులు ముస్తాబు చేస్తున్నారు. విద్యుత్ అలంకరణతో ప్రత్యేక ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. అరకులోయ, సుంకరమెట్ట, అనంతగిరి, ఎస్.కోట, తదితర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున చేరుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. కోరిక కోర్కెల తీర్చే కల్పవల్లిగా అమ్మవారు ప్రసిద్ధి గాంచారు. ఉదయం ప్రత్యేక పూజలు చేసి, మధ్యాహ్నం నుంచి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు.

మావోయిస్టులకు దూరంగా ఉండాలి

- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కమ్యూనిటీ పోలీసుల అవగాహన



ఇంజరి పంచాయతీ కోండ్రుంలో వాలీబాల్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎస్‌ఐ మనోజ్‌కుమార్

పెదబయలు: ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, మావోయిస్టులకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఐ పి. మనోజ్‌కుమార్ తెలిపారు. కమ్యూనిటీ పోలీసు కార్యక్రమంలో భాగంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన గిన్నెలకోట, జామిగుడ, ఇంజరి పంచాయతీల్లోని పిట్టలబొర్ర, ఎగువతారాబు, సప్పర్లమామిడి, అంబెరిపాడు, జొడియపుట్టు, ఇంజరి, కోండ్రుం, జముడం, ననుబరి గ్రామాల్లో అవగాహన కల్పించారు. వర్షాలు పడుతున్న దృష్ట్యా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జ్వరాలు, ఇతర వ్యాధులు వస్తే వెంటనే ఆస్పత్రికి తరలించాలని సూచించారు. గంజాయి సాగు, రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మందులు, యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమానికి ప్రత్యేక పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

వంతెనపై నిలిచిన వర్షపు నీరు

- ప్రమాదకరంగా వాహనదారుల ప్రయాణం



బొంగరాలపాడు వంతెనపై వర్షపునీరు

అడ్డతీగల: అడ్డతీగల–ఏలేశ్వరం ప్రధాన రహదారిలోని మడేరు వాగుపై ఉన్న బొంగరాలపాడు వంతెన ప్రమాదాలకు నెలవుగా మారుతోంది. వర్షం పడితే చాలు నీరు నిలిచిపోతోంది. వంతెనకు రెయిలింగ్ పక్కనే వర్షపునీరు కిందకి పోవడానికి ఏర్పాటు చేసిన రంధ్రాలు మూతపడటంతో ఈ పరిస్థితి నెలకొంటోంది. దాంతో వాహనదారులు జారిపడి గాయాల పాలవుతున్నారు. రెండేళ్ల క్రితం క్వారీ లారీ రెయిలింగ్‌ని ఢీకొని వాగులో పడిపోయింది. ఆ సమయంలో 40 అడుగుల మేర రెయిలింగ్ ధ్వంసమైంది. తిరిగి పునర్నిర్మాణానికి నోచుకోలేదు. ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

వరద బాధితులకు యూటీఎఫ్ వితరణ



వరదబాధిత కుటుంబాలకు వంట సామగ్రి పంపిణీ చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

కూనవరం: ఇటీవల గోదావరి నది ముంపునకు గురై సర్వం కోల్పోయిన తాళ్లగొమ్ము, గొమ్ము రాయిగూడెం గ్రామాల్లోని వరద బాధిత కుటుంబాలకు యూటీఎఫ్ గంగవరం మండలాధ్యక్షుడు కె.రఘుబాబుదొర, జిల్లా కోశాధికారి కె.కృష్ణల ఆధ్వర్యంలో రూ.42 వేలు విలువ చేసే వంట సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమం కోసమే కాకుండా సామాజిక స్పృహతో సమాజ సేవా కార్యక్రమాలు చేసేందుకు యూటీఎఫ్ ముందుంటుందన్నారు. యూటీఎఫ్ గంగవరం మండల ప్రధాన కార్యదర్శి చవలం రాంబాబుదొర, మాజీ అధ్యక్షుడు రాంబాబు, జిల్లా కౌన్సిలర్లు బి.జగ్గారెడ్డి, రామకృష్ణారెడ్డి, సీహెచ్. వెంకటేశ్వరరావు, బాబూరావు, సీహెచ్.కృష్ణ, నరసింహారెడ్డి, మడకం వెంకన్నదొర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలపై వినతి

అరకులోయ రూరల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కార్యకర్తలు, ఆయాలు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. స్థానిక వైఎస్సార్ కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్ల, హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నాగమ్మ మాట్లాడుతూ ఫేస్ యాప్ రద్దు చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటలక్ష్మి, కె. లక్ష్మి, కార్యకర్తలు రాధ, భారతి, నిర్మల, సుశీల పాల్గొన్నారు.
హుకుంపేట: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు హైమావతి డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి నిరసన చేపట్టారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మికి వినత పత్రం అందించారు.

విస్తృతంగా వాహన తనిఖీలు



ప్రధాన రహదారిలో తనిఖీలు నిర్వహిస్తున్న అడిషనల్ ఎస్ఐ రాంబాబు

వై.రామవరం: స్థానిక గ్రామ శివారులోని మండల లోతట్టు ప్రాంతానికి వెళ్లే ప్రధాన రహదారిలో సోమవారం వారపు సంత సందర్భంగా అడిషనల్ ఎస్ఐ కె.రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేశారు. ఒకపక్క సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని, మరోపక్క సరిహద్దు ప్రాంతం నుంచి గంజాయి అక్రమ రవాణా అవుతుందని సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు. వాహనాల్లో రవాణా చేస్తున్న సామగ్రిని పరిశీలించారు. అనుమానితులను, అపరిచితులపై గట్టి నిఘా విధించారు. డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రికార్డులు సక్రమంగా లేని వాహనాలపై కేసులు నమోదు చేశారు. సీఆర్పీఎఫ్ డీ42 బెటాలియన్ పోలీసులు పాల్గొన్నారు.

ముమ్మరంగా విద్యుత్ లైన్ పనులు



దారకొండలో కొత్తగా స్తంభాలు వేస్తున్న సిబ్బంది

సీలేరు: మారుమూల గిరిజన గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలన్న లక్ష్యంతో విద్యుత్ లైన్ల పనులు చేపడుతున్నట్టు ట్రాన్స్‌కో జేఈ ఎంటీ రమణ తెలిపారు. చింతపల్లి, జీకే వీధి మండలాల్లోని మారుమూల గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్తగా 537 స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో సీలేరు, దారకొండ పంచాయతీల్లో 77 స్తంభాల పనులు చేస్తున్నామన్నారు. మరిన్ని గ్రామాల్లో కొత్త స్తంభాల ఏర్పాటుకు సర్వే జరుగుతుందన్నారు. రానున్న వర్షాకాలంలో గిరిజన గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టామన్నారు.

ఇంటర్ పరీక్షకు 12 మంది గైర్హాజరు

రాజవొమ్మంగి: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల జూనియర్ కళాశాల కేంద్రంగా నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షలకు ఐదో రోజు సోమవారం 12 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ విజయ మోహనరావు తెలిపారు. సోమవారం బోటనీ, మ్యాథ్స్, సివిక్స్ పరీక్షలతోపాటు ఒకేషనల్ కోర్సుకు పరీక్షలు జరిగాయి. జనరల్ సబ్జెక్టుకు 306 మందికిగాను 296 మంది, ఒకేషనల్ కోర్సులకు చెందిన 18 మందికిగాను 16 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలు రాశారు.

ఘనంగా ప్రపంచ ఓరల్ హెల్త్ డే



విద్యార్థినులతో ప్రదర్శన నిర్వహిస్తున్న డాక్టర్ గౌతమి

వై.రామవరం: యార్లగడ్డ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం ప్రపంచ ఓరల్ హెల్త్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం గౌతమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెచ్ఎం మద్దికొండ ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అవగాహన సదస్సు, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌతమి మాట్లాడుతూ బాలికల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు, వైద్యసేవలు పొందే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో విద్యార్థిని మృతి



శాంతి మృత దేహం

హుకుంపేట: మండలంలోని గత్తుం పంచాయతీ గాలిపాడుకు చెందిన నాల్గో తరగతి విద్యార్థిని అనారోగ్యంతో విశాఖ కేజీహెచ్‌లో సోమవారం మృతి చెందింది. గ్రామానికి చెందిన వల్లాయి అప్పన్న, మలమ్మల కుమార్తె శాంతి(10) స్థానిక ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతోంది. కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగోలేకపోవడంతో తల్లిదండ్రులు విశాఖ కేజీహెచ్‌లో చేర్పించారు. ఈ నెల 17న చిన్నారి తండ్రి వినతి మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందించాలని కలెక్టరేట్‌లో పని చేస్తున్న వరుణ్‌కుమార్‌ను కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. సదరు వ్యక్తి కేవలం వెయ్యి రూపాయలు ఇచ్చి పంపించారని పాప తల్లిదండ్రులు వాపోయారు. దాంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించుకునే స్తోమత లేకపోవడంతో పాప ఆరోగ్యం క్షీణించి మృతి చెందిందని వారు కన్నీరుమున్నీరుగా విలపించారు.

23 నుంచి గండిపోశమ్మ జాతర



గండిపోశమ్మ అమ్మవారు

దేవీపట్నం: గొందూరులో అఖండ గోదావరి నది ఒడ్డున వెలసిన మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారి జాతర ఈ నెల 23వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతోపాటు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. గరగల నృత్యాల, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జాతరకు వచ్చిన భక్తులందరికీ అన్నసమారాధన ఏర్పాటు చేస్తున్నారు. ఐదు రోజులపాటు రాత్రిళ్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ సిబ్బంది తెలిపారు.

బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ



బాధిత కుటుంబానికి బియ్యం అందచేస్తున్న సర్పంచ్ నాగార్జున

చింతూరు: వర్ష ప్రభావిత కుటుంబాలకు సర్పంచ్ ముచ్చిక నాగార్జున సోమవారం బియ్యం పంపిణీ చేశారు. ఇటీవల భారీ వర్షాలకు కుమ్మూరులో కుర్సం రామచంద్రయ్య, రామకృష్ణ, రత్తమ్మల ఇళ్లపై చెట్టు విరిగి పడడంతో అవి దెబ్బతిన్నాయి. సర్పంచ్ నాగార్జున బాధిత కుటుంబాలను పరామర్శించి 20 కిలోల చొప్పున బియ్యాన్ని అందించారు. వీఆర్వో రామకృష్ణ, సచివాలయ సిబ్బంది వెంకటరాజు, ముఖేష్, వలంటీర్లు నాగామణి, రవళిక, వైఎస్సార్‌సీపీ నాయకుడు కుర్సం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మ్యుటేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి



మాట్లాడుతున్న గోపాల్

కొయ్యూరు: వారసత్వ భూములను పంచుకోడానికి వీలుగా మ్యుటేషన్లకు దరఖాస్తు చేసుకోవాలని పాడేరు ఐటీడీఏ సంక్షేమ పథకాల మానిటరింగ్ యూనిట్ అధికారి గోపాల్ తెలిపారు. గ్రామ స్వరాజ్య సమితి ఆధ్వర్యంలో సోమవారం శరభన్నపాలెంలో కినపర్తి, పెదమాకవరం, వెలగలపాలెం పంచాయతీల్లో యువతకు ఆయన అవగాహన కల్పించారు. ఆధార్‌లో చిరునామా మార్చుకునేందుకు వీలుగా తీసుకున్న చర్యలను వివరించారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి యువత ముందుండాలని సూచించారు. గ్రామ స్వరాజ్య సమితి కార్యదర్శి బి. రాము, సంస్థ ప్రతినిధులు డి.వై. నాయుడు, టి. శంకర్, గణేశ్, లోవరాజు రమేష్ పాల్గొన్నారు.

ఈతపల్లి వాగుపై వంతెన నిర్మించాలి



ఈతపల్లి వద్ద వాగుపై గిరిజనులు నిర్మించుకున్న కర్రల వంతెన

రంపచోడవరం: ఆకూరు పంచాయతీ ఈతపల్లి గ్రామాన్ని ఆనుకుని ప్రవహించే కొండవాగుపై వంతెన నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ కోరారు. సోమవారం ఈతపల్లి వాగును సీపీఎం బృందం పరిశీలించింది. అనంతరం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ చెక్క దిమ్మలు, కర్రలతో ప్రజలు వంతెన నిర్మించుకుని రాకపోకలు సాగిస్తున్నారని, వర్షాకాలంలో కొండవాగు పొంగడం వల్ల కనీసం నడవడానికి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ వెళ్లడానికి సౌకర్యం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం, ఐటీడీఏ అధికారులు స్పందించి ఈతపల్లి, కొయ్యలగూడెం, ఆకూరు, కింటుకూరు గ్రామాల ప్రజలకు ప్రయాణ ఇబ్బంది లేకుండా వాగుపై వంతెన నిర్మించాలన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్ల వాణిశ్రీ, గిరిజన సంఘం జిల్లా నాయకులు ఈతపల్లి సిరిమల్లిరెడ్డి, సాగర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ హనుమంతరావు

జి.మాడుగుల: సొలభం పంచాయతీ ఎస్. కొత్తూరులో మత్స్య దేవత జాతర పురస్కరించుకుని మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను సర్పంచ్ బసరం హనుమంతరావు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ భర్త కె. కొండబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి సత్వరం స్పందించాలి

రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే



స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్న పీవో సూరజ్‌గనోరే, సబ్ కలెక్టర్ శుభం బన్సల్

రంపచోడవరం: స్పందనలో వచ్చిన అర్జీలు సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో సోమవారం వివిధ శాఖలకు చెందిన అధికారులతో పీవో, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, ఏపీఓ జనరల్ సీహెచ్ శ్రీనివాసరావులతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఈవారం 46 దరఖాస్తులు వచ్చాయన్నారు. రంపచోడవరం మండలం పందిరిమామిడి నుంచి వై. రామవరం మండలం చవితిదిబ్బలు గ్రామం వరకు మంజూరైన రోడ్డు పనులు భీమవరం నుంచి నరసాపురం మధ్యలో పది కిలోమీటర్లు మేర నిలిచిపోయాయని, వాటిని పూర్తి చేయాలని బోలగొండ ఎంపీటీసీ బచ్చెల మంగమ్మ, కుంజం వెంకటరమణ విన్నవించారు. చిలకమామిడి గ్రామంలో కిరాణా కొట్టు ఏర్పాటుకు లక్ష రూపాయల రుణం మంజూరు చేయాలని దివ్యాంగురాలు ఒంటికుల రామాయమ్మ కోరారు. దేవీపట్నం మండలం గిన్నెపల్లి, తాటివాడ గ్రామంలో జీపీఎస్ స్కూలు భవన పనులు మధ్యలో నిలిచిపోయాయని, వాటిని పూర్తి చేయాలని పాముగండి సర్పంచ్ కె. బుచ్చన్నదొర, కలుం స్వామిదొర దరఖాస్తు సమర్పించారు. దేవిపట్నం మండలం డి.ఎస్. పాలెం పంచాయతీలోని మునకలగూడెం నుంచి సీహెచ్ గంగవరం వరకు రెండున్నర కిలోమీటర్ల మేర మెటల్ రోడ్డు నిర్మించాలని డీఎస్ పాలెం సర్పంచ్ ఎం.పి. రత్నారెడ్డి కోరారు.

కవితా దినోత్సవం



కవిత చదివి వినిపిస్తున్న విద్యార్థిని

అనకాపల్లిటౌన్: స్థానిక డైట్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ప్రపంచ కవితా దినోత్సవం ఘనంగా జరిగింది. కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ వైకుంఠరావు, అకాడమిక్ డీన్ ఈశ్వరరావు కవితా దినోత్సవ ప్రాముఖ్యాన్ని విద్యార్థులకు వివరించారు. ముందుగా విద్యార్థులకు కవితా పోటీలు నిర్వహించారు.

సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్లు



పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న సీఆర్పీఎఫ్ పోలీసులు

వై.రామవరం: సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా వై.రామవరంలో సోమవారం సీఆర్పీఎఫ్ డీ42 బెటాలియన్ పోలీసుల ఆధ్వర్యంలో పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఒకపక్క వారపు సంతకు, మరోపక్క ప్రభుత్వ కార్యాలయాల పనులపై వచ్చిన 200 మందికి వీటిని అందించారు. కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంటు కమాండెంట్ ఎం.ఎల్. నాయుడు, ఇన్‌స్పెక్టరు వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

సివిల్స్ కాంపిటీషన్ పుస్తకాలు అందజేత

కొయ్యూరు: సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతున్న బూదరాళ్ల పంచాయతీ గరిమండకు చెందిన కొర్రా మహేష్‌కు తహసీల్దారు తిరుమలరావు సోమవారం పుస్తకాలు అందజేశారు. తహసీల్దారు కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న దుమంతి సత్యనారాయణ వీటిని సమకూర్చారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ గిరిజన యువకుడు సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

చెరువు మూసేయాలి

పరవాడ: రసాయన వ్యర్థ జలాలు నిల్వ చేయ డానికి తానాం గ్రామాన్ని ఆనుకొని రాంకీ యాజమాన్యం తవ్వకాలు జరిపిన చెరువును వెంటనే మూసివేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు.